నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 11 ఏప్రిల్ 2024 పేజీలు 16

అంగరంగ వైభవంగా

# చౌడేశ్వరిదేవి ఉత్సవాలు

- ఆకట్టుకున్న గాడిదలతో ప్రదర్శనలు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :**
కల్లూరు లో శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ప్రతి ఏటా ఉగాది సందర్భంగా ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఆలయం చుట్టూ బురద చేసి అందులో కాడెద్దులను, గాడిదలను ప్రదక్షణ మిగతా 2లో

బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

# సయోధ్య



బైరెడ్డి ఆధ్వర్యంలో కలిసిన భూమా, ఇరిగెల కుటుంబాలు

- భూమా ఇరిగెల కుటుంబాలు కలిసి ప్రయాణం
- రాబోయే ఎన్నికల్లో బైరెడ్డి శబరి, భూమా అఖిలప్రియ లను గెలిపించేందుకు కృషి చేస్తాం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :**
ఆళ్లగడ్డ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కలిసికట్టుగా పనిచేసి నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ ఉమ్మడి టిడిపి జనసేన బిజెపిఅభ్యర్థి భూమా అఖిలప్రియ ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఇరిగెల, భూమా కుటుంబాలు స్పష్టం చేశాయి. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో భూమా అఖిలప్రియ కుటుంబం టిడిపిలో, ఇరిగెల కుటుంబం జనసేనలో కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించిన విషయం విధితమే. అందులో భాగంగా ఆళ్లగడ్డకు ఎన్డీఏ తరపున మిగతా 7లో

**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :**
ఇల కైలాసమైన శ్రీగిరి క్షేత్రంలో ఐదు రోజులుగా జరుగుతున్న ఉగాది మహోత్సవాలకు బుధవారం శాస్త్రోకంగా పూర్ణాహుతి నిర్వ హించి ముగింపు పలికారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఉగాది మహోత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన వేలాది మంది కన్నడ భక్తులు తరలివచ్చారు. కాలినడకన, వాహనాల్లో వచ్చి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ముందుగా యాగశాలలో చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను మిగతా 2లో





ముగిసిన

# ఉగాది మహోత్సవాలు

- శాస్త్రోక్తంగా పూర్ణాహుతి
- నిజాలంకరణలో శ్రీభ్రమరాంబాదేవి
- అశ్వవాహనంపై విహరించిన స్వామిఅమ్మవార్లు




నంద్యాల నియోజకవర్గం

కాంగ్రెస్ కోటపై

# టిడిపి జెండా

- టిడిపి కంచుకోటపై కాంగ్రెస్... ఆపై వైసీపీ
- దేశ ప్రధానిని - లోక్‌సభ స్పీకర్‌ను అందించిన నంద్యాల నియోజకవర్గం
- రెండు ఉప ఎన్నికలతో కలిపి 17 పర్యాయాలు ఎన్నికలు
- ఇద్దరికి మంత్రి వర్గంలో అవకాశం
- స్వతంత్ర అభ్యర్థులకు అవకాశం కల్పించిన నియోజకవర్గం
- మూడుసార్లు నియోజకవర్గ పునర్విభజన
- మొదటి ఎమ్మెల్యే మల్లు సుబ్బారెడ్డి - ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా రవి
- అత్యధిక మెజార్టీ శిల్పా మోహన్‌రెడ్డి - అత్యల్ప మెజార్టీ మల్లు సుబ్బారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :**
జిల్లాల పునర్విభజనలో ఉమ్మడి కర్నూలులోని నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పడింది. జిల్లా కేంద్రంలోని నంద్యాల నియోజకవర్గం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. దేశ ప్రధాని, లోక్‌సభ స్పీకర్‌ని అందించిన పార్లమెంటు నియోజకవర్గంగా చరిత్ర పుటల్లోకెక్కింది. 1952వ సంవత్సరంలో మొదటగా మద్రాస్ రెసిడెన్సిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రెండు ఉప ఎన్నికలతో కలిపి మొత్తం 17 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. నంద్యాల మొదటి ఎమ్మెల్యే మల్లు సుబ్బారెడ్డి కాగా ప్రస్తుతం ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన మిగతా 2లో

# నేడు రంజాన్ పర్వదినం

విద్యుత్ దీపాలతో మసీదులు ముస్తాబు
ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలకు పూర్తయిన ఏర్పాట్లు

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :**
ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగను గురువారం జరుపుకోనున్నారు. ఈదుల్ ఫితర్‌గా పిలిచే పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, మసీదులో ప్రార్థనలు ఆదరించిన ముస్లింలు పండుగకు మిగతా 2లో



తాగునీటి సమస్య

## తలెత్తకుండా చూడాలి

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

వార్త 6లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌జి.సృజన

## సమరం.. సంబరం...

- నుగ్గులతో సయ్యాట
- వీరభద్రస్వామి ఉత్సవాల్లో నుగ్గులాట ప్రత్యేకత
- 25 మందికి గాయాలు

వార్త 6లో



కుప్పలుగా పోసిన నుగ్గులు



## అంగరంగ వైభవంగా చౌడేశ్వరిదేవి ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

చేయించడం సాంప్రదాయంగా వుంది. ఈ ఏడాది కూడా ఈ సాంప్రదాయాన్ని వైభవంగా నిర్వహించారు. గాడిదలను అలంకరించి నగరంలోని పలు ప్రాంతాల నుండి చౌడేశ్వరి దేవి ఆలయానికి తీసుకువచ్చి ప్రదక్షిణలు చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది.

## నేడు రంజాన్ పర్వదినం

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధమయ్యారు. ఈమేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఈద్గాల్లో, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**ముప్పై రోజుల కఠిన ఉపవాస దీక్ష :** షవ్వాల్ చాంద్ (నెల వంక) బుధవారం రాత్రి కనిపించగానే గురువారం పండుగ జరుపుకోవాలని మత పెద్దలు ప్రకటించారు. దీంతో పండుగ ఏర్పాట్లలో ముస్లింలు నిమగ్నమయ్యారు. సేమియా, అత్తర్, దుస్తులు ఇతరత్రా కొనుగోళ్లకు వచ్చిన వారితో రహదారులు కిక్కిరిసిపోయాయి. ముప్పై రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. తెల్లవారుజామున (ఫజర్) సమాజ్ ఆదరించి ఈదుల్ ఫితర్ సమాజ్ చదవాల్సి ఉంటుంది. నమాజ్ కు వెళ్లే ముందు పవిత్రంగా (గుసూల్) తలస్నానం చేసి కొత్త దుస్తులు ధరించి, అత్తరు పూసుకోవడం అనవాయితీ. అలాగే సేమియా లేదంటే ఏదైనా తీపి పదార్థం తిని వజూ చేసుకొని సమాజ్ కోసం ఈద్గాలకు వెళ్తారు.

**ఫిత్రా దానం ఇవ్వాల్సిందే.. :** ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరు ఫిత్రా (దానం) తప్పక చెల్లించి ఈదుల్ ఫీతర్ నమాజ్ చదవాల్సి ఉంటుంది. పండుగరోజు పుట్టిన బిడ్డ పేరిట కూడా ఫిత్రా దానం ఇవ్వాలని మతపెద్దలు చెబుతారు. బహిరంగ మార్కెట్లో రెండున్నర కిలోల గోధుమల ధర ఎంత ఉంటోందో అంత మొత్తంలో ఫిత్రా చెల్లించనున్నారు. తద్వారా నిరుపేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఏర్పాట్లు పూర్తి :** రంజాన్ పండుగ నేపథ్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని కమిటీ రోడ్డు, పార్క్ రోడ్డు ఈద్గాల వద్ద కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు.

# ముగిసిన ఉగాది మహోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

హోమగుండంలోకి ఆహుతిగా సమ ర్పించి యాగకార్యక్రమాన్ని పూర్తి చేశారు. పూర్ణా హుతి అనంతరం వసంతోత్సవం జరిపించారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు వసంతాన్ని పసుపు,సున్నం, సుగంధద్రవ్యాలు కలిపిన మంత్రపూరిత జలాన్ని భక్తులపై చల్లారు.

**అవభృథం-త్రిశూలస్నానం**

వసంతోత్సవం తరువాత చండీశ్వరస్వామివారికి మల్లికాగుండం వద్ద అవభృథం ఆ తరువాత త్రిశూలస్నానం కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వసంతోత్సవం ముగిసిన వెంటనే చండీశ్వరస్వామి వారిని ఆలయ ప్రాకార ప్రదక్షిణతో మల్లికాగుండం వద్దకు వద్దకు పల్లకీలో తోడ్కొనిరావడం జరిగింది. తరువాత చండీశ్వరస్వామికి అవభృథం జరిపించబడింది. ఈ అవభృథంలో రుద్రాధ్యాయ మంత్రాలతో చండీశ్వరస్వామివారికి శుద్ధజలం,పంచామృతాలు, భస్మోదకం,కుంకుమోదకం, హరిద్రోదకం, సుగంధోదకం, బిల్వోదకం,పుష్పోదకం, నారికేళోదకం మొదలైన వాటితో స్నపన కార్యక్రమం నిర్వహించబడింది.

**త్రిశూలస్నానం :** మల్లికాగుండంలో త్రిశూలస్నాన కార్యక్రమం జరిపించబడింది.ఈ కార్యక్రమములో చండీశ్వర స్వామివారికి మల్లికాగుండంలో పుణ్యస్నానం జరిపించబడింది. త్రిశూలస్నానం జరిగే సమయములో మల్లికాగుండ జలాన్ని తలపై ప్రోక్షించుకోవడం వలన పాపాలన్ని నశించి శ్రేయస్సు కలుగుతుందని చెబుతారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఈవో పెద్దిరాజు,అధికారులు,అర్చక స్వాములు పాల్గొన్నారు.

**సకల శుభాలు ప్రసాదించే భ్రమరాంబా..**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీభ్రమరాంబాదేవి నిజరూపంలో దర్శనమిచ్చారు. అష్టభుజాలు కలిగిన ఈ దేవి



శూలం,బాకు,గద,ఖడ్గం,విల్లు, డాలు,పరిగ మొదలైన ఆయుధాలను ధరించి జగన్మాతగా దర్శనమిచ్చారు.అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్ని తొలగిపోయి,సకల శుభాలు కలుగుతాయని చెప్పబడు తుంది.అనంతరం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ నిర్వహించారు. ఉభయ దేవాలయ ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో అశ్వవాహ నంపై ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేంబు చేయించారు.ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి హారతులిచ్చారు.అనంతరం ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు.



# కాంగ్రెస్ కోటపై టిడిపి జెండా

(మొదటిపేజీ తరువాయి)

ఇద్దరు ఆయా ప్రభుత్వాల్లో మంత్రి వర్గంలో అవకాశం లభించింది. టిడిపి నుంచి ఎన్ఎండి ఫరూక్ కాగా, కాంగ్రెసు పార్టీ హయంలో శిల్పా మోహన్‌రెడ్డి మంత్రిగా పని చేశారు. నంద్యాల అసెంబ్లీ నుంచి నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడం ఒక చరిత్రగా చెబుతారు. మూడు సార్లు నియోజకవర్గ పునర్విభజన జరిగింది. 1953లో నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల పట్టణం, నంద్యాల రూరల్, పాణ్యం, బనగానపల్లె, గడివేముల, బండిఆత్మకూరు, గోస్పాడు, గాజులపల్లె (ప్రసుత్తం మహానంది) మండలాలు ఉండేవి.



నంద్యాల మొదటి ఎమ్మెల్యే మల్లు సుబ్బారెడ్డి

1978లో నంద్యాల పట్టణంతో పాటు నంద్యాల రూరల్, బండిఆత్మకూరు, మహానంది మండలాలు ఉన్నాయి. 2009లో నంద్యాల పట్టణం, నంద్యాల రూరల్, గోస్పాడు మండలాలు నియోజకవర్గ పరిధిలోకి వచ్చాయి. ఒకప్పటి కాంగ్రె స్ కంచుకోటపై టిడిపి జెండా ఎగిరింది. ఆ తరువాత టిడిపి కంచుకోటపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. ప్రస్తుతం కాంగ్రెస్ కంచుకోటపై వైఎస్సార్‌సీపీ జెండా పాతింది.



మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి

1955లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందిన గోపవరం రామిరెడ్డి మరణంతో 1959లో మొదటిసారి ఉప ఎన్నిక జరిగింది. దివంగత భూమా నాగిరెడ్డి మరణంతో 2017లో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందింది. 1978లో బొజ్జా వెంకటరెడ్డి జనతా పార్టీ తరుపున నంద్యాల నుంచి గెలుపొందారు. ఎన్ఎండి ఫరూక్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందగా, మల్లు సుబ్బారెడ్డి, బొజ్జావెంకటరెడ్డి, శిల్పా మోహన్‌రెడ్డి రెండు సార్లు గెలుపొందారు. 1985లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్ దివంగత ఎన్టి రామారావు తెలుగుదేశం ప్రభుత్వంలో చక్కెర శాఖతో పాటు మైనార్టీ సంక్షేమం, వక్ఫ్‌బోర్డు, ఉర్దూ ఆకాడమీ, ముస్లిం సాధికారితా శాఖ మంత్రిగా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందిన శిల్పా మోహన్‌రెడ్డి దివ ంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా పని చేశారు. ఎన్ఎండి ఫరూక్ 1999-2002 వరకు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా, 2002-2004 వరకు ఉన్నతవిద్యాశాఖ మంత్రిగా, 2017 నుంచి 2018 వరకు వైద్య, విద్య శాఖ మంత్రిగా, 1994-1999 వరకు శాసనసభ ఉప సభాపతిగా, 2017-2018వరకు శాసన మండలి



దివంగత బొజ్జ వెంకటరెడ్డి

చైర్మన్‌గా పని చేశారు. ఆయన పిటీషన్స్ కమిటీ, ప్రివిలేజస్ కమిటీల్లో సభ్యులుగా పని చేశారు. 1962 సాధారణ ఎన్నికల్లో మల్లు సుబ్బారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా, కాంగ్రెస్ పార్టీ తరుపున పి ఆంధోని రెడ్డి పోటీ చేయగా ఆ ఎన్నికల్లో మల్లు సుబ్బారెడ్డి 851 అత్యల్ప ఓట్లతో గెలుపొందారు. 2004 సాధార ణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున శిల్పా మోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్ఎండి ఫరూక్ పోటీ చేయగా ఆ ఎన్నికల్లో శిల్పా మోహన్‌రెడ్డి 48,677 అత్యధిక ఓట్లతో గెలుపొంది నంద్యాల నియోజక వర్గంలో చరిత్ర సృష్టించారు. నంద్యాల పార్లమెంటులో 1991 సంవత్సరంలో పివి నరసింహారావు దేశ ప్రధానిమంత్రి అయిన తరువాత 1991 సాధారణ ఎన్నికల్లో నంద్యాల ఎంపిగా ఎన్నికైన గంగుల ప్రతాప రెడ్డి ప్రధానిమంత్రి కోసం రాజీనామా చేయడంతో నంద్యాల పార్లమెంటు ఉప ఎన్నికల్లో పివి నరసింహ రావు పార్లమెంటు సభ్యుడిగా 5,80,297 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొంది గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో ఎక్కారు. 1996 సాధారణ ఎన్నికల్లో ప్రధానమంత్రి హోదాలో పివి నరసింహరావు రెండవసారి నంద్యాల పార్లమెంటు అభ్యర్దిగా పోటీగా 98,530 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే ఎన్నికల్లో ఆయన బరంపురం నుంచీ గెలుపొందడంతో అక్కడ నుంచి ఎంపిగా కొనసాగుతూ నంద్యాల పార్లమెంటు సభ్యుడిగా రాజీనామా చేశారు. 1977 సాధారణ పార్లమెంటు ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 42 పార్లమెంటు స్థానాలకు గాను 41 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా నంద్యాల పార్లమెంటు స్థానాన్ని జనతాపార్టీ కైవసం చేసుకుంది. నీలం సంజీవరెడ్డి జనతాపార్టీ నుంచి, కాంగ్రెస్ పార్టీ నుంచి పెండేకంటి వెంకటసుబ్బయ్య పోటీ చేయగా ఆయనపై 35,743 ఓట్లతో గెలుపొందారు. 6వ లోక్‌సభకు 1977 మార్చి 26 నుంచి 1977 జులై 13వరకు స్పీకర్‌గా పని చేశారు. నంద్యాల నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన బొజ్జా వెంకటరెడ్డి నంద్యాల పార్లమెంటు సభ్యులుగా 1989లో గెలుపొందారు. నంద్యాల నుంచి మూడు సార్లు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందిన దివంగత భూమా నాగిరెడ్డి 2014 సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా రెండవసారి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థిగా ఆరవసారి మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తలపడనున్నారు.



దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు



దివంగత లోక్‌సభ స్పీకర్ నీలం సంజీవరెడ్డి



ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**137-నంద్యాల నియోజకవర్గం**

| సం. | అభ్యర్ధి | పార్టీ | అభ్యర్ధి | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|---|---|
| 1952 | ఎం. సుబ్బారెడ్డి | ఇండి | జి. రామిరెడ్డి | కాంగ్రెస్ | 2490 |
| 1955 | జి.రామిరెడ్డి | ఇండి | ఎం. సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | 11558 |
| 1959 | (ఉ.ఎ)జి.వెంకటరెడ్డి | కాంగ్రెస్ | పి. ఆంధోనిరెడ్డి | ఇండి | 3572 |
| 1962 | ఎం. సుబ్బారెడ్డి | ఇండి | పి. ఆంధోనిరెడ్డి | కాంగ్రెస్ | 851 |
| 1967 | ఎస్.బి.నబి సాహెబ్ | కాంగ్రెస్ | సి. ఈశ్వరయ్య | ఇండి | 11513 |
| 1972 | బొజ్జా వెంకటరెడ్డి | ఇండి | ఎస్. బి.నబి సాహెబ్ | కాంగ్రెస్ | 6611 |
| 1978 | బొజ్జా వెంకటరెడ్డి | జనతా | నబీసాహెబ్ | కాంగ్రెస్ | 1693 |
| 1983 | సంజీవరెడ్డి | టి.డి.పి | బొజ్జా వెంకటరెడ్డి | కాంగ్రెస్ | 23241 |
| 1985 | ఎన్.ఎం.డి. ఫరూక్ | టి.డి.పి | జి.పార్థసారధిరెడ్డి | కాంగ్రెస్ | 8447 |
| 1989 | వి.రామనాథరెడ్డి | కాంగ్రెస్ | ఎన్.ఎం.డి.ఫరూక్ | టి.డి.పి | 7212 |
| 1994 | ఎన్.ఎం.డి.ఫరూక్ | టి.డి.పి | కె.మగ్బుల్ హుసేన్ | కాంగ్రెస్ | 39813 |
| 1999 | ఎన్.ఎం.డి.ఫరూక్ | టి.డి.పి | ఎస్పీవైరెడ్డి | ఇండి | 3825 |
| 2004 | శిల్పా మోహన్‌రెడ్డి | కాంగ్రెస్ | ఎన్.ఎం.డి ఫరూక్ | టి.డి.పి | 48677 |
| 2009 | శిల్పా మోహన్‌రెడ్డి | కాంగ్రెస్ | ఎ.వి. సుబ్బారెడ్డి | పి.ఆర్.పి | 31889 |
| 2014 | భూమా నాగిరెడ్డి | వైసీపీ | శిల్పా మోహన్‌రెడ్డి | టి.డి.పి | 3604 |
| 2017 | (ఉ.ఎ)భూమాబ్రహ్మానందరెడ్డి | టి.డి.పి | శిల్పా మోహన్‌రెడ్డి | వైఎస్సార్‌సీపీ | 27465 |
| 2019 | శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి | వైసీపీ | భూమాబ్రహ్మానందరెడ్డి | టి.డి.పి | 32427 |

# పురాతన వృక్షాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని ధర్మారం గ్రామంలోని పురాతన వృక్షాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు ఆరోపించారు. అనంతరం డోన్ ఆర్‌డిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు హిందూ సాంప్రదాయ ప్రకారం ఆరాధిస్తున్న వృక్షాన్ని కొందరు భూఆక్రమణదారులు వంక, పోరంబోకులను ఆక్రమించుకొని, షాపులు నిర్మాణం చేయాలనే దురుద్దేశ్యంతో అక్కడ ఉన్న పురాతన వృక్షాన్ని కూల్చివేయడం దారుణమన్నారు. కావున గ్రామప్రజల హింధూ సాంప్రదాయాలకు విలువ లేకుండా పురాతన వృక్షాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు రాజు, ఐఎఫ్‌టియు నాయకులు నాయుడు, శ్రీరాములు, మధుకుమార్‌లు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగుదాం

– కర్నూలు పార్లమెంటు ఎన్డీయే పక్షాల సమన్వయ సమావేశం



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న బీటీనాయుడు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసి కూటమిని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేద్దామని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు, బీజేపీ ఇన్‌ఛార్జి విట్టా రమేష్, జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, జనసేన ఇన్‌ఛార్జి చింతా సురేష్‌బాబులు అన్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల సమన్వయ సమావేశం టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కర్నూలు పార్లమెంటు పరిధిలోని ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు, కూటమి పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్‌మోహన్‌రెడ్డి రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు, రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు సమిష్టి నిర్ణయం తీసుకున్నారని, అందువల్ల రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయి వరకు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖచ్చితంగా నాయకుల సూచనలు పరిగణలోకి తీసుకొని రానున్న ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఓట్ల దొంగ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని, ముఖ్యంగా పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన జగన్‌మోహన్‌రెడ్డి పాలన నుంచి విముక్తి కల్పించేందుకు ఎన్డీయే కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ వాలంటీర్ల ద్వారా ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, ఇందుకుగాను కూటమి నుంచి ఒకరు చొప్పున కార్యకర్తను 50ఇళ్లకు నియమించుకొని ప్రజలను అనునిత్యం చైతన్యం పరుస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ముందుగా ఎన్టీఆర్, పూలే విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వీరభద్రగౌడ్, రాఘవేంద్రరెడ్డి, టీజీ భరత్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, బొగ్గుల దస్తగిరి, ఆదోని బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారధి వాల్మీకి, టీడీపీ నాయకులు మీనాక్షినాయుడు, బీజేపీ నాయకులు పోలంకి రామస్వామి, కపిలేశ్వరయ్య, సూర్యప్రకాష్, ప్రేమ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, మురహరిరెడ్డి, శ్రీరాములు, వెంకటరాముడు, జనసేన నాయకులు మల్లప్ప, వెంకటప్ప, రాజశేఖర్, అర్షద్, రేఖాగౌడ్, టీడీపీ మహిళా నాయకురాలు ముంతాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ గిడ్డాంజినేయస్వామి రథోత్సవం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** మంత్రాలయం నియోజక వర్గం. పెద్దకడుబూరు మండలం పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ గిడ్డాంజినేయస్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో అశేష భక్త జనవాహినుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామి వారికి ఉదయం 8.గంటల నుండి 1గంట వరకు భక్తులు ఆకుపూజ. కుంకమార్చన. బిల్వార్చన. జలాభిషేకం. రుద్రాభిషేకం. తులసిఅర్చన. పంచామృ తాభిషేకం.వంటి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవమూర్తిని. పూర్ణకుంభం తోనుమేళతాళాలతోను మంగళ వాయు ద్యాలతో గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక దేవాలయం వద్ద ఉన్న రథం దగ్గరకు వెళ్లి స్వామి వారికి నైవేద్యం సమర్పించి అనంతవరం రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథోత్సవంను వేలాది మంది భక్తులు నదుమ రథాన్ని దాదాపు వంద మీటర్ల వరకు రథాన్ని లాగి మళ్లీ యథాస్థానంలో ఉంచారు. ఈ రథాన్ని తిలకించేందుకు తారాపురం గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అలాగే ఆదోని. ఎమ్మిగనూరువంటి పట్టణాలనుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ రథోత్సవం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దకడుబూరు ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు రామ్మోహన్ రెడ్డి. చంద్రశేఖర రెడ్డి. జడ్పీటీసీ సభ్యురాలు జాము రాజేశ్వరి. భీమసేన్ రావు కౌసిక్. జామ్ మూకన్న. ఆలయ కార్యనిర్వాహణాధికారి రాంప్రసాద్.వారి సిబ్బంది ఆలయ అర్చకులు టి బసవరాజు స్వామి. రామిరెడ్డి. టిడిపి నాయకులు భరత్ కుమార్ స్వామి. హరిశ్చంద్ర. పాల్గొన్నారు.

# నంది వాహనం పై విహరించిన స్వామి వారు



నంది వాహనంపై స్వామి వార్ల గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్ల నంది వాహనంపై విహరించారు. బుధవారం కన్నడ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వహించే స్వామి వారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక అలంకారాలు చేసి ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డిచే వేద పండితులు రవిశంకర్ అవధాని వేద మంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది కన్నడీగులు ఓంకార నామస్మరణల మధ్య స్వామి వార్ల పల్లకి సేవ ఆలయ మాఢవీధుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర చెక్ పోస్టును ఎస్పీ తనిఖీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన లింగాలగట్టు అంతర్రాష్ట్ర చెక్ పోస్టును నంద్యాల ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ నగదు,మద్యం, బంగారం,వెండి వస్తువులు అక్రమంగా రవాణా కాకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఏదైనా సమాచారాన్ని తక్షణమే అధికారులకు తెలియచేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, శ్రీశైలం సీఐ జి. ప్రసాదరావు ఉన్నారు.



# హసీనాబేగం మృతికి నివాళులు అర్పించిన బీసీ రాజారెడ్డి



నివాళులు అర్పిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణానికి చెందిన ఉర్దూ ఉపాధ్యాయురాలు సయ్యద్ ఫయాజ్ తల్లి సయ్యద్ హసీనా బేగం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి బుధవారం ఉదయం ఆయన ఇంటికి చేరుకొని హసీనా బేగం భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన జమాల్ బాషా

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బనగానపల్లె పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. బనగానపల్లె కోవెలకుంట్ల రహదారిలో ఆర్.ఆర్ ఫంక్షన్‌హాల్ సమీపం నందు రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో చాగలమర్రికి చెందిన జమాల్ బాష అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న బనగానపల్లె పోలీసులు మృతదేహాన్ని పంచనామ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాన పంట కాల్వకు గండి

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు రిజార్వాయర్‌కు చెందిన తిమ్మరాజు చెరువు వద్ద గల ప్రధాన పంట కాల్వకు బుధవారం మధ్యాహ్నం భారీగా గండి పడటంతో ఆ నీరు పంట పొలాలపైకి ప్రవహించింది. దీంతో రైతులు చాలా కంగారుపడ్డారు. అనంతరం కొద్దిసేపటి క్రితం గండిని పూడ్చివేయడం జరిగింది.

# మండలంలో ఈద్గాలు ముస్తాబు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండలంలోని ఈద్గాలు ముస్తాబయ్యాయి. గురువారం అనగా రేపు రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాలలో ప్రార్థ నలు నిర్వహించనున్నారు. ఆళ్లగడ్డ పట్టణం తోపాటు మండలంలోని కోట కందుకూరు తదితర గ్రామాల్లోని ఈదుగాలను ముస్తాబు చేయడం జరిగింది. కోట కందుకూరు ఈద్గాను టిడిపి నాయకులు నన్నే బాయి గారి జిలా నిమాజీ జెడ్పిటిసి చాంద్ భాషాలు ముస్తాబ్ చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మద్యంబాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని పంచలింగాల చెక్‌పోస్టు వద్దబుధవారం కర్నూలు సెబ్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దూపాడు గ్రామానికి చెందిన కుమ్మరి ఈశ్వరమ్మ నుంచి 140బాటిళ్లు, కర్నూలు బంగారుపేటకు చెందిన ఎన్ఎస్. వరాలు నుంచి 26బాటిళ్లు, సల్కాపురం గ్రామానకిఇ చెందిన ఫాతిమాబీ నుంచి 12బాటిళ్లు, కర్నూలుకు చెందిన సందీప్ నుంచి 9మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్స్పెక్టర్ నరసనాయుడు, పంచలింగాల సెబ్ ఎస్ఐ రాజశేఖర్ పట్టుకున్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

**కోసిగి మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని దాడులు చేసి పట్టుకున్నట్లు సెబ్ సిఐ మహబూబ్‌భాష, యస్ఐ రమేష్‌బాబు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కందుకూరు గ్రామానికి చెందిన హరిజన ఈరన్న అనే వ్యక్తి 8బాక్సుల్లో 768ఒరిజినల్ చాయిస్ విస్కీ టెట్రా ప్యాకెట్లను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. కర్ణాటక మద్యంపై ప్రత్యే నిఘా పెట్టినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని రిమాండు తరలిస్తున్నామన్నారు.సెబ్ సిబ్బంది నాగరాజు, రాముడు, మధు, శ్రావణ్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ శవం లభ్యం

**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మగ శవం లభ్యమైనట్లు నాలుగో పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కర్నూల్ టౌన్, బళ్లారి చౌరస్తా సమీపాన, ఎన్.హెచ్ 44 సర్వీస్ రోడ్ ప్రక్కన, హోటల్ కేశవ గ్రాండ్ సమీపాన గల మురికి కాలువలో ఒక మగ మనిషి శవము వయసు సుమారు 45 – 50 సంవత్సరాలు కలిగి ఉండి ఉండవచ్చు అని సీఐ తెలిపారు. సుమారు 5.5 ఎత్తు కలిగి, ముదురు గోధుమ రంగు ఫుల్ షర్టు మరియు నీలం కలర్ జీన్స్ ప్యాంటు కలిగి ఉండి, చామన చాయ రంగు కలిగి చనిపోయి ఉండినాడు. అతని శరీరం మీద ఎలాంటి గాయాలు లేవు. మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరచడం జరిగినది.సదరు మగ మనిషి ఆచూకీ తెలిసినచో కర్నూల్ నాలుగో పట్టణ పోలీసు అధికారులకు తెలపవలసినదిగా సిఐ కోరారు.

సూర్య గురువారం 11 ఏప్రిల్ 2024

# గ్రామదేవతలకు బోనాలు సమర్పణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామదేవతలకు భక్తులు బుధవారం అధిక సంఖ్యలో తరలివెళ్లి బోనాలు సమర్పించారు. మండలంలో మండలంలోని గ్రామాలలో వెలసిన మారెమ్మ, సుంకులమ్మ, పెద్దమ్మ అమ్మవార్లకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో మేళతాళలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయాలలో కొలువు దీరిన అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బత్తలూరు గ్రామంలో వెలసిన మారెమ్మ ఆలయంలో చుట్టు పక్కల గ్రామాలైన ఎర్రగుడిదిన్నే, నల్లగట్ల, శాంతినగరం, విజయనగరం తదితర గ్రామాల నుండి ప్రజలు ఎడ్ల బండ్ల పై తరలి వచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే దొర్నిపాడు మండలం డబ్ల్యు గోవిందిన్నే గ్రామంలో వెలసిన పెద్దమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.

## భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరికలు



భూమా జగత్ విఖ్యాత రెడ్డి సమక్షంలో తెదేపా లో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో బుధవారం పట్టణంలో పలువురు చేరారు. ఆళ్లగడ్డ టౌన్ కి చెందిన సోముల శ్రీనివాస రెడ్డి, సోముల రామకృష్ణ రెడ్డి మరియు వీరి అనుచర వర్గం 40 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. భూమా విఖ్యత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు ఎస్వీ ప్రసాద్ రెడ్డి ,సోముల శేఖర్ రెడ్డి, సోముల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి దేవస్థానం నందు అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవరోజు బుధవారం నాడు శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహించడం జరిగింది. ఉగాది సందర్భంగా అమ్మవారికి బోనాలను సైతం సమర్పించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం స్వామివార్ల కళ్యాణ కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చౌడేశ్వరీదేవి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈ.వొ కామేశ్వరమ్మ తెలిపారు.

# నేడు అంతర్జాతీయ పార్కిన్సన్స్ దినోత్సవం

**– కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లెపల్లె బాబురావు**



డాక్టర్ చల్లెపల్లె బాబురావు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్‌:** ఆడవారిలో పార్కిన్సన్స్(కంపవాతం) జబ్బు ఎక్కువగా వస్తుందని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ చల్లెపల్లె బాబురావు అన్నారు. ఏప్రిల్ 11న అంతర్జాతీయ పార్కిన్సన్స్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పార్కిన్సన్స్(కంపవాతం) ఈ వ్యాధిని గురించి వేదకాలంలోనే ప్రస్తావించడం జరిగిందన్నారు. కణాల నుంచి ఉత్పత్తి అయ్యే సబ్‌స్టాన్‌టియా నైగ్రా తగ్గితే ఈ జబ్బు వస్తుందన్నారు. ఈ జబ్బు మగవారిలో కంటే ఆడవారిలో అధికంగా వస్తుందన్నారు. నడవడానికి, స్నానం చేయడానికి, దుస్తులు ధరించడానికి ఎక్కువ సమయం తీసుకోవడం ఈ జబ్బు లక్షణాలు అన్నారు. ప్రస్తునికి పార్కిన్సన్స్ వ్యాధిని నయం చేసే చికిత్స ఏదీ లేదన్నారు. సైక్రియాట్రిస్ట్ సలహా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా మెరుగైన జీవితాన్ని గడపవచ్చన్నారు.

## రాజకీయాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దండి..ఎస్సై జగదీశ్వరరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బుధవారం ప్యాపిలి పట్టణంలో ఎస్సై జగధీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామంలో గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జగధీశ్వర్‌రెడ్డి పోతు దొడ్డి గ్రామస్తులతో మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల చేసుకో వాలని, మిగిలిన సమయంలో పల్లెల్లో అన్నదమ్ములుగా ఉన్న మీరు రాజకీయాలను అడ్డంపెట్టు కొని గ్రూపులుగా విడిపోయి, గొడవలు, ఘర్షణలు, అల్లర్లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోకూడదన్నారు. అలాగే ఎన్ని కలు ప్రశాంతంగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

## 16మంది వాలంటీర్లు రాజీనామా



రాజీనామా చేసిన వాలంటీర్లు.

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణం 17వ వార్డు సుంకులమ్మ గుడి సచివాలయంలో పనిచేస్తున్న 16 మంది వాలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. అనంతరం సచివాలయ అడ్మిన్ లీలావతికి రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రతి పేద ఇంటికి చేరాలన్న లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు. అయితే నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే వాలంటీర్లను కొంతమంది రాజకీయ నాయకులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను సేవా దృక్పథంతో ప్రజలకు అందజేశామని వారు స్పష్టం చేశారు.

# చంద్రబాబు విజన్‌తో రాష్ట్రం అభివృద్ధి: టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చంద్రబాబునాయుడు విజన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని సీక్యాంపులో ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా కార్యాలయంలో ఆయన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ ప్రభుత్వం ఎదుర్కొన్న ఇబ్బందులను వారితో ఆయన చర్చించారు. రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రంలో తెలంగాణ కంటే ఎక్కువ ఫిట్‌మెంట్ చంద్రబాబునాయుడు ఇచ్చినట్లు టీజీ భరత్ గుర్తు చేశారు. లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఉద్యోగుల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ ఐదేళ్లు రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడిన పడుతుందన్నారు. తమ ప్రభుత్వం వస్తే సకాలంలో పెన్షన్ అందిస్తామన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ఉన్న 6వేల మంది పెన్షనర్లు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని టీజీ భరత్ కోరారు. ఇక కర్నూలులో తాము దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది నాయకులు వచ్చి వెళ్తుంటారని, స్థానికంగా ప్రజలకు అన్ని విధాల ఉండగా ఉంటున్న తనను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, సెక్రటరీ శివారెడ్డి, ట్రెజరర్ రాజారావ్, మాజీ అధ్యక్షుడు మద్దిలేటిరెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ పాపారావు, రిటైర్డ్ జైళ్ల శాఖ అధికారి నాగేశ్వరరెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ పక్కీరయ్య, రిటైర్డ్ ఆర్‌టీవో శ్రీధర్, ఆర్జా రామక్రిష్ణ పాల్గొన్నారు.

# ముస్లింలకు టిడిపి హయాంలోనే ప్రత్యేక స్థానం

**పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ.శ్యాంబాబు**



ముస్లిం సోదరులతో మాట్లాడుతున్న కేఈ.శ్యాంబాబు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ హయాంలో, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న పాలనలో రాష్ట్రంలోని ముస్లింలందరికీ ప్రత్యేక స్థానం కల్పించడం జరిగిందని పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ.శ్యాంబాబు అన్నారు. బుధవారం మండల ముస్లిం సోదరులతో కేఈ.శ్యాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ.శ్యాంబాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ముస్లింలందరికీ ఓటు రూపంలో ఇప్పుడు మంచి అవకాశం వచ్చిందని, ఇన్నాళ్ళు ఓట్ల కోసం ముస్లింలను వాడుకొని మోసం చేసిన వైయస్ఆర్ నాయకులకు తగిన గుణపాఠం ఓటు ద్వారా నేర్పాలన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ముస్లింల కోసం ఏమి చేయలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో ముస్లింలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముస్లింలకు నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన పథకాలను సైతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆనాటి పథకాలన్నంటినీ నిర్వీర్యం చేశారన్నారు. కావున త్వరలో జరగబోయే ఎన్నికలలో ముస్లింలు వైకాపాకు, ఆ పార్టీ నాయకులకు సరైన గుణపాఠం చెప్పాలని కోరారు.

# మళ్లీ వైసీపీని గెలిపిస్తేనే మరింత సంక్షేమం, అభివృద్ధి

◆ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ◆ వైసీపీలోకి భారీగా చేరికలు



ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను గెలిపిస్తేనే రాష్ట్రంలో సుపరిపాలన, మరింత సంక్షేమం అభివృద్ధి జరుగుతుంది అని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీఆధ్వర్యంలో.. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సమక్షంలో దాదాపు 50 మైనారిటీ కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారు. అదే విధంగా మండిగిరి మాజీ సర్పంచ్ శేషిరెడ్డి, ఆనంద్ ఆధ్వర్యంలో మండిగిరి ప్రాంతానికి చెందిన దాదాపు 25 కుటుంబాలకు చెందిన యువకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడటంతో ముస్లింలతో పాటు అన్నివర్గాల ప్రజలు అభద్రతాభావంతో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోని పట్టణంలో హిందువులు, ముస్లింలు కలిసిమెలిసి అన్నదమ్ములాగా సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రశాంతంగా ఉన్న ఆదోనిలో ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ నేను, వైసీపీ పార్టీ ఉన్నంతవరకు అలాంటి పరిస్థితులు రానీవ్వబోమని స్పష్టం చేశారు. 14ఏళ్ల టిడిపి పాలనలో చంద్రబాబు ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదన్నారు. వెన్నుపోటు, మోసం, అబద్దాలతో టిడిపి పార్టీ ప్రజలను మభ్యపెడుతున్నారని, చంద్రబాబు పాలన అంతా అవినీతిమయమని విమర్శించారు. జగన్ పాలనలో అవినీతికి తావులేకుండా నేరుగా ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. అలాంటి ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీర్వాదం, సహకారం ఉండాలని అకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఆదోని ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 13న సీతారాముల కళ్యాణోత్సవం

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్‌:** శ్రీరామనవమిని పురస్కరించుకొని నగరంలోని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఈ నెల 13వతేదీన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ సమితి అధ్యక్షుడు కృష్ణన్న పేర్కొన్నారు. బుధవారం నగరంలోని లలితా కళా సమితిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఈ నెల 11వతేదీ నుంచి సాయంత్రం 6గంటలకు నగరంలోని వెంకటేష్ థియేటర్ గోశాలలో పసుపు, తలంబ్రాల సేవ, 12న తిరుమంజన సేవ, 13న సాంస్కృతిక కార్యక్రమాలు, ధార్మిక ప్రవచనం, శ్రీ సీతారాముల కళ్యాణం, ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా బ్రహ్మశ్రీ డాక్టర్ దీవి హయగ్రీవాచార్య వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. అనంతరం కళ్యాణ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. గౌరవ అధ్యక్షుడు మోక్షేశ్వర్, ఉపాధ్యక్షు డు నారాయణరెడ్డి, ఎస్వీ మహాబలేశ్వర్, కార్యదర్శి నాగోజీరావు, కార్య వర్గ సభ్యులు కలికి మురళి, నగర అధ్యక్షుడు టీసీ మద్దిలేటి పాల్గొన్నారు.



# ఈ ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గుర్తించండి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ ఐదేళ్లలో ఎంత నష్టపోయామో ప్రతి ఒక్కరూ గుర్తించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం నగరంలోని ఏ క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రతి వర్గం నష్టపోయిందన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కూర ఈ ఐదేళ్ల పాలనకు, గత టీడీపీ పాలనకు తేడా గమనించాలని కోరారు. తమ ప్రభు త్వం ఉండి ఉంటే రంజాన్‌కు తోఫా



మాట్లాడుతున్న టీజీ భరత్

ఇచ్చేదన్నారు. ఈ ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇవ్వకుండా ముస్లింలను బాధపెడుతున్నారన్నా. ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని సాగనంపి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టీజీ భరత్ కోరారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొవాలన్నారు. కర్నూలులో తనను గెలిపిసేత పరిశ్రమలు తీసుకవచ్చి ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యే పదవికి అర్హులైన వారిలో తాను మొదటి స్థానంలో ఉంటానన్నారు. దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్న తమను ప్రజలు ఆదరిస్తే మరింత సేవ, అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# రేపు ఎన్డీఏ కూటమి అభ్యర్థులతో టిడిపి సమన్వయ కార్యక్రమం

**టిడిపి క్యాడర్ తరలిరావాలని టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు పిలుపు**
**హాజరుకానున్న కూటమి అభ్యర్థులు డాక్టర్ పార్థసారథి, నాగరాజులు**



ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలోని స్థానిక జేబీ గార్డెన్‌లో రేపు (శుక్రవారం) టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఆదోని ఎమ్మెల్యే, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థుల పరిచయ కార్యక్రమం జరుగుతుంది. దీనికిఆదోని నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, నా అభిమానులు అందరూ తరలిరావాలి అని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా.. టిడిపిశ్రేణుల సమన్వయం, పరిచయ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథితో పాటు కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి నాగరాజు, జనసేన పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని తెదేపా శ్రేణులకు మీనాక్షినాయుడు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. టిడిపి క్యాడర్ అంతా తమ అభిమాననాయకుడు మీనాక్షినాయుడుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పొత్తుల్లో భాగంగా ఆదోని సీటును బిజెపి పార్టీకి ఖరారు చేయడంతో ఇక్కడి తెలుగు దేశం పార్టీ క్యాడర్ ఆశలన్నీ ఆవిరై పోయాయి. దీన్ని ముందే గ్రహించిన మీనాక్షినాయుడు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దిద్దుపాటు చర్యలు చేపట్టారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు నేరుగా తన అనుచర వర్గాన్ని, కార్యకర్తలను పరిచయం చేసే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో బలమైన అనుబంధం ఉన్న మీనాక్షినాయుడు ఈ సమావేశం ద్వారా నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు స్ట్రాంగ్ మెస్సేజ్ ఇవ్వనున్నారు. మనకు మంచి రోజులు రానున్నాయి.. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రానుంది.. ఎవ్వరూ అధైర్య పడవద్దని పార్టీ క్యాడర్‌కు మీనాక్షినాయుడు బలమైన సంకేతం పంపనున్నట్లు తెలుస్తోంది. ఆదోని అసెంబ్లీ, కర్నూలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థులను కలిసికట్టుగా గెలిపించుకునేందుకు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన ముస్లిం నిరుపేద కుటుంబాలకు బుధవారం స్ఫూర్తి సేవా సమితి సభ్యులు మధు చేతుల మీదుగా దాతల సహకారంతో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో కఠోరమైన ఉపవా సాలతో జరుపుకుంటారని, నెల రోజుల పాటు ఉపవాసాలను పాటించి అల్లాపై తమ భక్తిని చాటుకుంటారని, అలాంటి రంజాన్ మాసంలో పేదలకు సాయం అందించడం నిజమైన దైవ సేవ అని పవిత్ర ఖురాన్ చెబుతుందన్నారు. దాతల సహకారంతో రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణ పరిసర ప్రాంతాల్లోని 40 ముస్లిం పేద కుటుంబాల కు రంజాన్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంజియాదవ్, మోహన్‌రెడ్డి, నారాయణస్వామి, వెంకటేష్, వాల్మీకి సురేష్, హుమయున్, శివయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి ఫరూక్ డిస్‌ఛార్జ్

**- హైదరాబాద్‌కు వెళ్లిన ఫరూక్**
**- నిలకడగా ఆరోగ్యం**
**- పలువురి పరామర్శ**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** రోడ్డు ప్రమాదానికి గురైన నంద్యాల టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి ఫరూక్ బుధవారం ఆసుపత్రి నుంచి డిస్‌చార్జి అయ్యారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండటంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. బుధవారం ఆయనను పలువురు పరామర్శించారు. మాజీ మంత్రి అఖిల ప్రియ దంపతులు, భూమా జగత్ విఖ్యాత్, భార్గవ రామ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి, మెడినోవా అధినేత మల్లు రామచంద్రారెడ్డి, జెవిఆర్ఆర్ లక్ష్మికాంత్‌రెడ్డి, వైసీపీ నేత డా.రాకేష్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ నాయకులు శంకరయ్య, తదితరులు ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు.



పరామర్శిస్తున్న భూమా, మల్లు రామచంద్రారెడ్డి



పరామర్శిస్తున్న మాజీ మంత్రి అఖిల ప్రియ దంపతులు, భూమా విఖ్యాత్‌రెడ్డి

ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలిపారు.



పరామర్శిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి



పరామర్శిస్తున్న జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన భూమా అఖిలప్రియ



సమస్యలు తెలుసుకుంటున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలం గోవింద పల్లెలో ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం చేపట్టే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోవింద పల్లె టిడిపి నాయకులు రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు

**– కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలులో మరోసారి వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య అన్నారు. బుధవారం నగరంలోని 22వార్డులో వార్డు ఇన్‌చార్జి బి.భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఈబి.ధర్మ, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు మంగమ్మ, విజయలక్ష్మి, చెన్నమ్మ, ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ సెక్రటరీ సుచరిత, వార్డు వైసీపీ నాయకులు బాబ్లు, నాగార్జున, విజయ్, బాలు, అమర్, శ్రావణ్, సాయిరాం, కార్యకర్తలు, మహిళలు జమీల పాల్గొన్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టీజీ భరత్



ముస్లింలకు పండ్లు తినిపిస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో ఉన్న ముస్లింలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం నగరంలోని ఆనంద్ టాకీస్ వద్ద ఉన్న పాత ఈద్గాలతో ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దీవెనలతో రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా చేసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్‌రజాక్, జనసేన కర్నూలు ఇన్‌చార్జి అర్షిద్, టీడీపీ నేతలు రాజశేఖర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# కోట్లను కలిసిన కర్నూలు టిడిపి ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని సామాజిక వర్గానికి చెందిన కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల కురువ నాగరాజు బుధవారం డోన్ పట్టణంలోని కోట్ల స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అలేబాద్ పరమేష్, అలేబాద్ మల్లికార్జున తదితరులు ఉన్నారు.



కోట్లను మర్యాదపూర్వకంగా కలిసిన పంచలింగాల కురువ నాగరాజు

# ముస్లిం సోదరులకు ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఇఫ్తార్ విందు



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి బుధవారం ఆయన స్వగృహంలో ముస్లిం సోదరులకు ఇఫ్తా ర్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ప్యాపిలి మాజీ ఎంపిపి ఆర్‌ఈ. రాఘవేంద్ర, డోన్ పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఆలంకొండ మస్తాన్, ప్రధాన కార్యదర్శి ఆలీబాబా, జలదుర్గం సలాం, అజీజ్‌అహ్మద్, డిష్ వలి, నియోజకవర్గ టిడిపి యువనేతలు ధర్మా రం మన్నె గౌతమ్‌రెడ్డి, ధర్మారం మన్నె భరత్‌రెడ్డి, ఐటిడిపి పీరా, బిఎడ్ భాష, పార్థసారధిరెడ్డి (పార్థు) ఖాదర్‌వలి, నభి, ఎస్టి గుల్సన్, హుమాయున్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 11 ఏప్రిల్ 2024

# అభివృద్ధికి చిరునామా... టిడిపి ప్రభుత్వమే : బుడ్డా

## –బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరిన 20 కుటుంబాలు


మాజి ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టిడిపి చేరుతున్న అర్బనీ కాలనీ వాసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైసిపి ఐదేళ్ళ పాలనలో చేసిందేమి లేదని, ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పాలన సాగించిన జగన్‌కు బుద్ది చెప్పి అభివృద్ధికి చిరునామగా నిలిచిని తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉ న్నారని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో జంమన్న, మల్లికార్జున, బలరామ్‌ల అధ్వర్యంలో 20 కుటుంబాలు, డాక్టర్ నాగన్న హాస్పటల్ సమీపంలోని మాజి కౌన్సిలర్ తిమోతి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు చేరగా బుడ్డా పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడమే తప్పా చేసిందేమి లేదని, బటన్‌లు నొక్కేందుకే సమయం చాలడం లేదని, ఇంక అభివృద్ధి చేసేదెప్పుడుని విమర్శించారు. బడుగు బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పి ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చి మోసిన చేసిన ఘనత వైసిపిదేనని అన్నారు. ఓటమి భయంతో జగన్, వైసిపి నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అవి నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాలనీల్లో కనీస అభివృద్ధి నోచుకోలేక ప్రజలు స్వచ్చందంగా టిడిపిలో చేరుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయా కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నడీగులతో కళకళలాడిన మహానంది క్షేత్రం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- పలువురు అన్నదానాలు
- ఉచిత వైద్య శిబిరాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి తరలి వచ్చిన కన్నడీగులతో క్షేత్రం కలకలలాడింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నాటక, మహారాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడం, స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం ప్రతి ఏడాది జరుగుతుంది. ఇందులో భాగంగానే మంగళవారం సాయంత్రం నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ బుధవారం సాయంకాలం వరకు నిర్విరామంగా కొనసాగింది. క్షేత్ర పరిసర ప్రాంతాలన్నీ భక్తుల రద్దీతో నిండిపోయాయి. ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి ఉండి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణ చేస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు సేవలు అందిస్తూ విధులు నిర్వహించారు.

**ఆదుకున్న అన్నదానాలు :** మహానంది క్షేత్రానికి తరలి వచ్చిన కన్నడ భక్తులకు పలువురు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మహానంది క్షేత్ర పరిధిలో మహానంది నుంచి నంద్యాల మార్గం వెంట భక్తులకు సేవలు అందిస్తూ అన్నదానాలు, మజ్జిగ, మంచినీరు అందించారు. అలాగే తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఎండ వేడి నుంచి రక్షించేందుకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించారు.


భక్తులతో కలకలాడుతున్న మహానంది క్షేత్రం


పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

## గౌరు దంపతులు



**కల్లూరు మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం నెల అంత ఉపవాస దీక్షలతో ఉపక్రమిస్తున్న పాణ్యం, నందికొట్కూరు నియోజవర్గం ముస్లిం సోదర సోదరి మనులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ముస్లీంలు ప్రశాంతంగా జరుపుకోవాలి


ఈద్గా వద్ద పరశీలిస్తున్న ఎస్ఐ పెద్దయ్యనాయుడు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగను ముస్లీం కులస్థులు ప్రశాతంగా జరుపుకోవాలి ఎస్ఐ పెద్దయ్యానాయుడు తెలిపారు. బుధవారం హొళగుందలో ముస్లీంలు నమాజ్ చేసే ఈద్గాను పరిశీలించారు .గురవారం జరిగే రంజాన్ పండుగను ముస్లీం కులస్తులంతా కలిసికట్టుగా భక్తిశ్రద్దలతో జరుపుకోవాలన్నారు. హొళగుందలో ఐదు మసీదులకు చెందిన ముస్లీంలు ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద నమాజ్ చేసి పండుగను జరుపుకోనున్నారు. ఈద్గా వద్ద ఎస్ఐతో పాటు ఏఎస్ఐ శ్రీనివాసులు పోలీసు శేక్షావలి పాల్గొన్నారు.

# టీడీపీతోనే బీసీలకు న్యాయం : మల్లెల రాజశేఖర్



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. బుధవారం హుసేనాపురం గ్రామంలో జయహో బీసీ సమావేశం టీడీపీ బీసీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలో వచ్చిన తర్వాత బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యమైపోయాయన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదగడానికి ఎటువంటి నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే సబ్సిడీ ద్వారా బీసీలకు బ్యాంకు రుణాలు, ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. కేవలం గొప్పులు చెప్పుకోవడమే తప్ప బీసీలను ఓటు బ్యాంకింగ్‌గా మార్చుకొని జగన్ మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గుట్టపాడు మోహన్‌రెడ్డి, పాలకొల్లు సుధాకర్‌రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నాగశేషులు, బీసీ నాయకులు టీడీపీ, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, రానున్న కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెనస్ హాల్‌లో వడగాల్పుల తీవ్రత తగ్గింపు చర్యలపై జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో వీచే వడగాలులపై ప్రజలు జాగ్రత్తగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు 50డిగ్రీలకు చేరే అవకాశం ఉందని, ప్రజలు మధ్యాహ్నం 12.00గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాకుండా ఇళ్లలోనే ఉండాలన్నారు. వేసవిలో తాగునీటి సరఫరా ముఖ్యమని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే తన దృష్టికి తీసుకరావాలన్నారు. నీటి సరఫరా చేయలేని పక్షంలో నీటిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేవని తాగునీటి సరఫరాలో జాప్యం చేయవద్దని సూచించారు. తాగునీటి నిల్వలను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం శాఖల వారీగా ఆయా శాఖలు తీసుకోవాల్సిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూధన్‌రావు, అదనపు ఎస్పీ నాగరాజు, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డీపీఎం అనుపమ, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీవో నాగరాజునాయుడు, డీఆర్‌డీఏ పీడీ సలీంబాష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, డీఎంహెచ్‌వో ప్రవీణ్‌కుమార్, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

# సమరం... సంబరం...

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** త్రైత్రయుగంలో వీరభద్రస్వామి, కాళమ్మ దేవతల ప్రేమికుల ఆటకు గుర్తుగా నేటికి నుగ్గులాట ఆడడం ఆనవాయితీగా వస్తుంది. వీరభద్రస్వామి, కాళమ్మలకు వివాహం ఖాయమై పెళ్లి చేసుకోవడం వీరభద్రస్వామి జాప్యం చేస్తున్నాడనే నేపంతో కాళమ్మ దేవత వర్గీయులు ఆగ్రహించి యేటి వద్ద కాపుకాసి పిడికలు వేసి వీరభ ద్రస్వామి అవమాన పర్చారనే నేపంతో కాళమ్మ వర్గీయులు ఒకచోట ఉండగా, దానిని గమనించి బుధవారం వీరభద్రస్వామి వర్గీయులు మేల్కొని కాళమ్మ వర్గీయుల ప్రయత్నాన్ని విఫలం చేస్తారు. ఆనాడు ప్రేమికులుగా ఆడిన ఆట నేడు నుగ్గులాటగా మారింది. బ్రహ్మదేవుడు ఇరువ ర్గీయులను రాజీ పరిచి వారి వివాహానికి ముహూర్తం ఖరారు చేస్తారు. ఆ ఆచారం ప్రకారమే కారుమంచి గ్రామం నుండి రెడ్డి వంశీకులు ఆశ్వంపై క్వారీ చేస్తూ బంధు బలగంతో వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్డి తమ గ్రామానికి తిరుగు ప్రయాణంలో వీరభద్రస్వామి వర్గీయులు, కాళమ్మ వర్గీయులు విడి విడిగా విడిపోయి నెల రోజుల నుండి చుట్టు ప్రక్కల గ్రామాల్లో భక్తితో చేసిన నుగ్గులను ఇరువురు నుగ్గులతో కొట్టుకోవడం జరుగుతుంది. దాదాపు 30నిమిషాలపైగా ఈ నుగ్గులాట జరుగుతుంది. నుగ్గులాటలో గాయమైన భక్తులకు స్వామి విభూది పూసుకుంటే నయమవుతుందని భక్తుల నమ్మకం. స్వామివారి నుగ్గులాటలో పాల్గొన్న భక్తులు నిష్టతో ఉండి పాల్గొంటారని భక్తాదులు తెలియజేశారు. ఈ నుగ్గులాట సందర్భంగా వీరభద్రస్వామి, కాళికాదేవిలకు కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించడానికి, నుగ్గులాట తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు రావడం నుగ్గులాటకు ప్రత్యేక ఆకర్షణగా నెలకొంది. దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు మజ్జిగ పంపిణీ చేశారు.


నుగ్గులాట ఆడుతున్న ఇరువర్గీయులు


గుర్రంపై వస్తున్న కారుమంచి రెడ్డి

**కైరుప్పుల గ్రామాన్ని సందర్శించిన డిఎస్పీ :** కైరుప్పుల గ్రామంలో వీరభద్రస్వామి ఉత్సవంలో భాగంగా, నుగ్గులాటకు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు కూడ జరగకుండా సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ నుగ్గులాట సందర్భంగా 50మంది పోలీస్ సిబ్బంది, ఆస్పరి సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో నలుగురు ఎస్.ఐలు, పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ నుగ్గులాటలో సుమారు 50మందిపైగా గాయాలైనట్లు సిఐ తెలిపారు.

**భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు :** కైరుప్పుల గ్రామంలో కొలువైన వీరభద్రస్వామి, కాళమ్మ నుగ్గులాట సందర్బంగా దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ చైర్మన్, ఈఓ వరప్రసాద్, సర్పంచు తిమ్మక్క, ఎంపిటీసీ లక్ష్మీ, దేవాదాయ కమిటీ మెంబర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బద్రీ, మాజీ సర్పంచు శరబన్న, మాజీ ఎంపిటీసీ రవీంద్ర, గ్రామ పెద్దలు బంట్రోతు వీరేష్, శ్రీనివాసులు, గోపాల్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# నడియాడిన ధర్మ శ్రీరాముడు


ప్రవచనం చేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి తాను సమాజంలో ఎలా నడుచుకోవాలో తాను ఆచరించి చూపిన ఆదర్శ మూర్తి కాబట్టే సర్వమాన వాళికి శ్రీరాముడు ఆరాధ్య దైవం అయ్యాడని తెలుగు పండితులు, ధార్మిక ఉపన్యాసకులు డాక్టర్ కర్నాటి చంద్రమౌళి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని రాంబొట్ల దేవస్థానంలో శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్మరం నిర్వహించారు. మొదటిరోజు శ్రీరామనవమి విశిష్టతను ప్రవవించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నగరూరి దీప్తి, కార్పొరేటర్ నగరూరి శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి దినేష్, అర్చకులు గిరిశర్మ, మహాలక్ష్మి, కృష్ణకాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మల్లేష్ పాల్గొన్నారు.

# హాల్ టికెట్లు విడుదల

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఆదర్శ పాఠశాలల్లో 6వతరగతి ప్రవేశాలకు ఈ నెల 21న నిర్వహించే పరీక్షలకు హాల్ టికెట్లు విడుదలయ్యాని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జోషిలా వాట్స్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలో 124ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 21న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నారన్నారు. ఈ పరీక్షలు అన్ని మండలాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు జరుగుతాయన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్‌టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో రాయవచ్చని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో ఉగాది వేడుకలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఉగాది పండుగను పురస్కరించుకొని మండలంలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. కోవెలకుంట్లతో పాటు ఆయా గ్రామాలలోని మారెమ్మ, సుంకులమ్మ తదితర దేవాలయాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో ముక్కుబడులు తీర్చుకున్నారు. కోవెలకుంట్లలోని సుంకులంమ్మ, మారెమ్మ దేవాలయాలలో ఉదయం నుండి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ రోజు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కర్ణాటక భక్తులకు అన్నదాన కార్యక్రమం




అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో కర్ణాటక భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉగాది పండుగ సందర్భంగా పలు ప్రాంతాల చెందిన భక్తులు పాదయాత్రతో శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకొని తిరుగుత ప్రయాణంలో మహానంది, యాగంటి ఆలయాలను దర్శించుకొని నన్నూరు మీదుగా వారి ప్రాంతాలకు వెళ్లే శివ భక్తులు నన్నూరు గ్రామ పెద్దలు, ముస్లిం, మైనార్టీ ప్రజలు కుల,మతాలకు అతీతంగా అన్నదానం ఏర్పాటు చేశారు. దాదాపు 8వేలమంది కర్ణాటక భక్తులకు అన్నదానం చేశారు.

# బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సయోధ్య

(మొదటిపేజీ తరువాయి)

టిడిపిఅభ్యర్థి భూ మా అఖిలప్రియను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దింపడం జరిగింది. నియోజకవర్గంలో టిడిపి ,జనసేన కలిసి ఉమ్మడిగా ప్రచారం చేయాల్సి ఉండగా ఇరు కుటుంబాల మధ్య సయోధ్య లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. దీంతో ఇరు కుటుంబాల మధ్య సయోధ్యకు నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి తండ్రి సీనియర్ రాజకీయ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా భూమా, ఇరిగె ల కుటుంబాలతో ఆయన రెండు ద ఫాలుగా చర్చలు నిర్వహించారు. వారితో బైరెడ్డి జరిపిన చర్చలు సఫలీకృతం కావడం జరిగింది. కర్నూల్ లోని తన నివాసానికి బుధవారం ఆత్మీయ భేటీకి బైరెడ్డి ఇరు కుటుంబాలను ఆహ్వానించారు. భూ మా అఖిలప్రియ, భర్త భార్గవరామ్, సోదరుడు జగత్ విఖ్యాత్ రెడ్డి, ఇరిగె ల రాంపుల్లారెడ్డి ఆయన సోదరులు ఈ భేటీలో పాల్గొన్నారు. రెండు కుటుంబాల వారితో మాట్లాడి బైరెడ్డి వారి మధ్య సయోధ్య చేయడం జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ ఎన్డీఏ పక్షాలఅభ్యర్థి భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఇ రు కుటుంబాలు స్పష్టం చేశాయి. భూమా ఇరిగె ల కుటుంబాలు కలిసి ఎన్నికల్లో ముందుకు వెళుతుండడంతో నియోజకవర్గంలో టిడిపి జనసేన బలం మరింత పెరగనుంది.త్వరలోనే ఉమ్మడి కార్యాచరణ ప్రారంభిస్తామని టిడిపి జనసేన వర్గాలు తెలిపాయి.

# అధిక ఉష్ణోగ్రతల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డిఎంహెచ్ఓ డాక్టర్ వై ప్రవీణ్ కుమార్



**కల్లూరు, మేజర్‌న్యూస్:** వేసవికాలంలో ఎండలు మండుతున్న నేపథంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలు వడగాలులు వడ దెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కల్లూరు అర్బన్ శరీంనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత వేడి గాలుల కారణంగా వడదెబ్బకు గురి అవుతారని సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని తెలిపారు. శరీరంలో ఉష్ణోగ్రత పెరిగిపోయి శరీరంలో అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా బయట తిరగరాదని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, వేడి ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పని చేసే వారికి వ్యాధులతో బాధపడే వారికి వడదెబ్బ తగిలే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బకు గురి అయిన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్ పై సూచించిన విధంగా ఒక లీటరు వేడి చేసి చల్లార్చిన నీటిలో కలిపి తరచూ త్రాగించాలి అన్నారు. ఒకసారి కలిపిన ద్రవాన్ని 24 గంటల లోపల మాత్రమే వాడాలనీ తెలిపారు. ఆ తరువాత మిగిలిన ద్రవాన్ని పారబోసి కొత్త ప్యాకెట్ తో మళ్లీ కలపాలి అన్నారు ఈ జాగ్రత్తలకు వడదెబ్బ ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఓ ఆర్ ఎస్ పొడిని పాలు. పండ్ల రసాలు లాంటి ఇతర పానీయాలతో కలుపురాదని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానము ఏ విధంగా తయారు చేయాలో చూపించి మరియు పద్ధతుల గురించి ప్రజలకు సామాజిక ఆరోగ్య అధికారులు మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకవేళ ఓఆర్ఎస్ పొడి అందుబాటులో లేకుంటే ఒక లీటర్ నీటిలో నాలుగు స్పూన్ల చక్కెర మరియు ఒక టి స్పూన్ ఉప్పును కలిపి ద్రావణాన్ని తయారుచేసి త్రాపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఫర్హీం తపస్సు0, మహిళా ఆరోగ్య కార్యకర్తలు చందన, గంగమ్మ, రమణమ్మ, అరుణ, ఆశా కార్యకర్తలు, జ్యోతి, ఉమా, విజయలక్ష్మి, ఇమాంబి, వైద్య సిబ్బంది మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు వైసిపి అభ్యర్థి గా బుసినే విరుపాక్షి నామినేషన్..

## ఈనెల 21న ఆలూరులో వైసిపి కార్యకర్తల సమక్షంలో నామినేషన్..
## భారీగా హాజరుకానున్న వైసిపి శ్రేణులు..


ప్రచారంలో వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి

**ఆలూరు, మేజర్ న్యూస్:** ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 21న ఆలూరులో ఆదివారం నామినేషన్ వేయనున్నట్లు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి తెలిపారు.బుధవారం చిప్పగిరిలో వారి నివాసంలో మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం నలుమూలల నుండి వైసీపీ కార్యకర్తలు, నాయకులు జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచులు అందరూ హాజరుకావాలని అన్నారు.రాష్ట్రంలో మరోసారి సంక్షేమ పాలన రావాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు.రాష్ట్రంలో వైఎస్ జగనన్న కాలంలో ఆంధ్రప్రదేశ్ హరితాంధ్రప్రదేశ్ గా మారిందని అన్నారు. సకాలంలో వర్షాలు కురిసి ఐదేళ్లు పరిపూర్ణాంగా పంటలు పండి సస్యశ్యామలం అయ్యిందని అన్నారు.అవ్వ,తాత లకు పెన్షన్ లతోపాటు ఆసరా,చేయూత, రైతు భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. రాష్ట్రంలో 3లక్షల జగనన్న గృహాలు అందించారని ఇల్లు లేని పేదవాడు రాష్ట్రంలో ఉండకూడదని వారికి సెంటు స్థలంలో ఇల్లు నిర్మించి ఇచ్చారని అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా అందరికి ఎరువులు,విత్తనాలను అందించి రైతులకు అండగా నిలిచారని తెలిపారు.ఈ నెల 21 ఆదివారం వేసే నామినేషన్ తో టిడిపి నాయకులకు చుక్కలు కనపడాలని అన్నారు.చంద్రబాబు మోసపు మాటలు నమ్మవద్దని ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్న తో పాటు తనను ఆదరించాలని కోరారు.

# వైభవంగా శ్రీ గిడ్డాంజనేయస్వామి ప్రభోత్సవం



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటగిరి గ్రామంలో వెలిసిన శ్రీ గిడ్డాంజనేయ స్వామి ప్రభోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. మంగళవారం రాత్రి ముస్తాబు చేసి ఉంచిన ప్రభలో బుధవారం ఉదయం పౌరోహితుల మంత్రోఛ్చారణ, మంగళ వాయిద్యాల మధ్య శ్రీగిడ్డాంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రబోత్సవం పై ఆసీనులను గావించారు. అనంతరం ప్రభోత్స వానికి ప్రత్యేకమైన పూజలు జరిపి ప్రభకుగల కాడమానుకు ఇరువైపులా 24 మంది శ్రీ గిడ్డ ఆంజనేయస్వామి నామాన్ని ఉచ్చరిస్తూ ప్రభోత్సవాన్ని ముందుకు కదిలించారు. గిడ్డాంజనేయ స్వామి గోవిందా.. గోవిందా.. అని



స్వామి నామాన్ని భక్తులు జపించారు. నందికోలుశావ తో మంగళవాయిద్యాలు,పౌరోహితుల మంత్రోఛ్చారణలతో శ్రీ గిడ్డాంజనేయ స్వామి మహెూత్సవాని వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ లు హాజరయ్యారు. శ్రీ గిడ్డాంజనేయ స్వామి దేవాలయంలో వారికి ప్రత్యేకమైన పూజలు జరిపారు. అనంతరం సాయంత్రం పారువేటలను గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు తిరుమలయ్య, కేశవాచారి, గిడ్డయ్యాచారి లతో పాటుగా సర్పంచ్ నారాయణమ్మ వైసీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆలయ కమిటీ మెంబర్లు వెంకట శివుడు, డీలర్ రాముడు, నాగప్ప, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 13వతేదీ చివరి తేదీ అని జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. బుధవారం ఎన్నికల అంశం, ఉపాధి పనులపై రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్లో, నగర పాలక సంస్థ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఉండే 8 నియోజకవర్గాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన దరఖాస్తులైతే ఇక్కడే పంపిణీ అవుతాయని, అలా కాకుండా ఇతర జిల్లా, రాష్ట్రాలకు సంబంధించిన దరఖాస్తులు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లలో వచ్చినట్లు అయితే డీఆర్‌డీఏ పీడీకి పంపించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే డిస్పోజ్ చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సోమవారం నాటికి కూడా 13గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించలేదని, అందులో క్రిష్ణగిరి, కౌతాళం లాంటి మండలాల ఉన్నాయన్నారు. మరల ఇదే విదంగా పునరావృతం అయితే సంబంధిత మండలాల అధికారుల మీద చర్యలు తీసుకుంటామన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జేసీ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవతేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి శివ్‌నారాయణ్‌శర్మ, కోడుమూరు ఆర్‌వో శేషిరెడ్డి, ఆర్డీవో రామలక్ష్మి, చిరంజీవి, మురళి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూం తనిఖీ



అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల సమాచారానికి సంబంధించి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంలో పోల్‌డే మానిటరింగ్, రిపోర్ట్స్ మానిటరింగ్, సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్, కాల్ సెంటర్, ఫిర్యాదుల మానిటరింగ్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, బంగారు ఆభరణాలు మొత్తం కలిపి రూ.4కోట్ల 19లక్షల 19వేల 813లు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై మొత్తం 129ఫిర్యాదులు అందగా 48 ఫిర్యాదులు పరిష్కరించామని 81 ఫిర్యాదులను సరైన పత్రాలు లేనందున తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారాలకు సంబంధించి అనుమతుల కోసం 681 దరఖాస్తులు రాగా 533 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని , 57 దరఖాస్తులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయని మిగిలినవి తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. 23మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించామన్నారు. రాజకీయ పార్టీ అనుచరులకు సంబంధించి టీడీపీకి చెందిన 11మందిని, వైయస్సార్‌సీపీ చెందిన 15మందిని ఇతరులకు చెందిన 8మందిని మొత్తం 34మంది అనుచరులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# బియ్యం పంపిణీలో కార్డుదారులకు మోసం

- ★ డీలర్లు ఎండియుల కుమ్మక్కుతో జరుగుతున్న వ్యవహారం
- ★ అక్రమ దందాతో రూ.లక్షల్లో ఆదాయం
- ★ ఏమాత్రం పట్టించుకోని, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు



కాటపై డబ్బ పెట్టి బియ్యం తూకం వేస్తున్న ఎండియు దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం నిత్యావర సరకులను నేరుగా కార్డుదారులకు చేరువైయేలా వారి ఇండ్ల వద్దనే పంపిణీ చెయడానికి ఎండియు (మొబైల్ డిస్ప్లెయింగ్ యూనిట్) వ్యవస్థను తీసుకోచ్చింది.సదురు డీలర్ ద్వారా సరుకులను తీసుకుని మొబైల్ వాహనం ద్వారా కార్డుదారుల ఇంటికి వచ్చి వారి ముందరే తూకం చేసి బియ్యం,కందిబ్యాళ్ళు, చెక్కర,రాగి ఇతర సరకులను కార్డుదారులు ఏలాంటి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ సదుపాయం చేయడం జరిగంది.ఆయితే మండలంలో ఆ వ్యవహారం సక్రమంగా కాదు అక్రమంగా జరుగుతున్న బియ్యం నిలువు దోపిడితో రూ.లక్షల్లో ఆదాయం చేకూరుతున్న మండల రెవిన్యూ అధికారులు,విజిలేన్స్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని మండలంలో గట్టిగా ఆరోపణలు వినబడుతున్నారయి. డీలర్లు, ఎండియులు కుమ్మక్కుతో బియ్యం పంపిణిలో చేతివాటం ప్రదర్శిస్తూ కార్డుదారులకు కళ్ళు కప్పి మోసం చేస్తున్నారు. ఉదాహరణకు హొళగుందలో ఓ ఎండియు ఆపరేటర్ ఒక చౌకధర డిపో డీలర్ దుకాణం ద్వారా సరకులను తీసుకుని వచ్చి బహిరంగంగా బియ్యం పంపిణి చేస్తుండగా కాటాపై ఇనుప డబ్బను పెట్టి ఒక కేజీ తూకం గల తేడాతో కార్డుదారులకు అందించి నిలువు దోపిడి చేస్తున్న సంఘటన పాత్రికేయులకు కంటపడింది. ఆదృశ్యాన్ని కెమారాలో బందించి ఇదేమిటని బియ్యం పింపిణిలో డబ్బా పెట్టి లబ్దిదారులను మోసం చేస్తున్నావని ఆపరేటర్‌ను ప్రశ్నిస్తే అది అంతే అంటు నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం జరిగింది.లబ్దిదారులు అడిగితే కూడా సరైనా సమాధానం చెప్పకపోవడం లేదు.హొళగుంద మండలంలోని 17,204 తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నాయి.32 చౌకధర దుకాణాలు ఉన్నాయి.నెలవారీగా 2597 క్వింటాల్ బియ్యం,17,156 కేజీల కందిపప్పు,17,204 కేజీల రాగిపిండి,77 క్వింటాల్ చెక్కరను అందిస్తున్నారు.రేషన్ పంపిణిలో ఇక్కొక్క రేషన్ కార్డు నుండి కేజీ నుండి రెండు కేజీల వరకు ట్రూ కాళ్ల మోసం చేసి దాదపు 200 క్వింటాల వరకు బియ్యంను నొక్కేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో బియ్యం విలువ ఒక క్వింటాల్‌కు రూ.2000 వరకు పలుకుతుంది.ఎండియు ఆపరేటర్ల నొక్కేసిన బియ్యాన్ని స్థానిక గవి సిద్దేశ్వర రైస్ మిల్లులో అమ్ముకుని సోమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది.ఇలా నెలకు ఒక ఆపరేటర్ సరుకుల్లో రూ.లక్షలో ఆదాయం పోందుతున్నట్లు తెలిసింది.ఆదేవిధంగా ప్రభుత్వం ధరలు ప్రకారంగా కేజీ కందిబ్యాళ్లు 67 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా రూ.70 వసూలు చేస్తున్నారు.చెక్కర ప్యాకేట్ రూ.17 ఇవ్వాల్సి ఉండగా రూ.20 వసూల్ చేస్తున్నారు.అంథోదయ కార్డులకు రూ.6కే చెక్కర ప్యాకెట్ ఇవ్వాలి. రూ.20 వసూల్ చేస్తున్నారు.ప్రభుత్వం ఒక ధరకు అందిస్తే డీలర్లులు ఎండియులు కుమ్మక్కుతో రేషన్ కార్డుదారులతో నిలువు దోపిడి చేస్తు ఆక్రమాలకు పాల్పడితున్నారు.ప్రభుత్వం ఒక ఎండియులకు సరకులను పంపిణిమచేసేదుకు గాను నిర్వహణ ఖర్చుల కింద నెలకు రూ.21000 ఇన్సెంటివ్ అందిస్తుంది.అది సరిపోవడంలేదని ఇలా కార్డుదారులను మోసం చేస్తూ ఆక్రమాలకు పాల్పడుతూ భారీగా సంపాదిస్తున్నారు.ఎండియూల చేతివాటంతో మండలంలో జరుగుతున్న నిర్వహకంను రెవిన్యూ,విజిలైన్స్ అధికారులకు తెలిసినా తెలయనట్లుగా,చూసినా చూడనట్లుగా వారితో కుమ్మక్కైయ్యారని విమర్శలు వినబడుతున్నారు.ప్రతి నెల రెషన్ పంపిణి చేస్తున్న కార్యాక్రమంలో ఒక్క సారీ కూడా అధికారులు పర్యవేక్షించి తనిఖీ చేసినా దాఖలాలు లేవని ప్రజల ద్వారా విమర్శలు వినబడుతున్నాయి.కొంత మంది ఎండియు రాజకియ నాయకుల బలంతో వ్యవహారం కోనసాగిస్తున్నారని తెలుస్తోంది.కార్డుదారుల ద్వారా ఆక్రమంగా దోపిడి చేసిన బియ్యంను స్థానిక రైస్‌మిల్లుకు తరలించి అమ్ముకుంటున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.హొళగుందతో పాటు మండలంలో కొన్ని గ్రామాల్లో ఎండియులు చేస్తున్న నిర్వహకంపై ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పేదలకు అందాల్సిన బియ్యంను తూకం పేరితో మోసం చేసి వారి కడుపుకోడుతున్నా ఎండియులపై పూర్తీ స్థాయిగా విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.

### నూతన జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం ప్రారంభం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** నగరంలోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఆధునీకరించి జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి.సృజన బుధవారం ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక రించిన జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ కార్యాలాయన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.




# అర్హులందరికీ టిడ్కో గృహాలు అందిస్తా

**-కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ - హైకోర్టు బెంచ్ కర్నూలుకు తీసుకొస్తాం**

**-52వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నియోజకవర్గంలో అర్హులందరికీ టిడ్కో ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందజేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 52వ వార్డు పరిధిలోని సాయిబాబా సంజీవ నగర్, ఎల్‌బీఎస్ నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం ఆయన చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పెన్షన్లు, డ్రైనేజీ, విద్యుత్ వైర్ల సమస్యలను టీజీ భరత్‌తో మొరపెట్టుకున్నారు. భరత్ వారితో మాట్లాడుతూ.. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తీర్చాల్సిన బాధ్యత నాయకులపై ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రాగానే నిర్మాణ దశలో ఆగిపోయిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందిస్తామని చెప్పారు. తమ ప్రభుత్వంలో పెన్షన్లు రూ.4 వేలు ఇస్తామన్నారు. ముస్లిం సోదర సోదరీమణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలో ఉంటే రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని రంజాన్ తోఫాను అందజేసేదని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలన్నింటిని మళ్లీ అమలు చేస్తామన్నారు. అనంతరం అడ్వకేట్స్‌తో మాట్లాడుతూ.. తాను గెలిచి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల నుంచి సంవత్సరంలోపు కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా తీసుకువస్తానని చెప్పారు. న్యాయవాదులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ప్రజలం దరూతనపై నమ్మకం పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంఛార్జీ బొల్లెద్దుల రామకృష్ణ, నాగన్న, వేణుగోపాల్, కేవీ శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు, రంగస్వామి, హనుమంత రెడ్డి, అంజి, చాంద్, శాంతప్ప, సిద్ధయ్య, సర్దార్, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, అనిత, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.



# నగరంలో రంజాన్ సందడి

**కర్నూలు కల్చరర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో బుధవారం సాయంత్రం రంజాన్ సందడి కనిపించింది. ఆకాశంలో నెల వంక కనిపించడంలో గురువారం ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని వన్‌టౌన్‌లో ముస్లింలు మహిళలు వస్తువులను కొనుగోలు చేశారు. వన్‌టౌన్ ప్రాంతంలోని అంగళ్లు కిటకిటలాడాయి. ఆ ప్రాంతమంతా మహిళలతో కిక్కిరిసింది. బాదం పప్పు, సేమియా, ద్రాక్ష, గాజులు కొనుగోలు చేశారు.



కొనుగోళ్లు చేస్తున్న మహిళలు



ప్రజలతో కిటకిటలాడుతున్న వన్‌టౌన్ ప్రాంతం

